స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

-బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్
ఘట్‌కేసర్ ఎంపీపీ,అవుశాపూర్ సర్పంచ్ పలువురు టిఆర్ఎస్‌కు రాజీనామా
-బిజెపిలోకి చేరేందుకు సుముఖత
-టీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ ఇచ్చిన ఘట్‌కేసర్ ఎంపిపి
-స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోని మంత్రులు

అవుశాపూర్‌లో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి ఇంటివద్ద విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తదితరులు.

ఘటకేసర్ రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త: కేసీఆర్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయినాయని దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారారని బీజేపీ రాష్ట్ర చేరికల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అయినటువంటి జడ్పీటీసీ, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు కొద్ది రోజుల్లోనే బీజేపీలో చేరుతారని అన్నారు. ఘటకేసర్ మండల పరిషత్ అధ్యక్షుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి టీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరే సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తోపాటు ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, పార్టీ సినీయర్ నాయకుడు పి. మోహన్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావులు అవుశాపూర్‌లోని ఎంపీపీ నివాసానికి విచ్చేసి పార్టీ చేరికపై చర్చలు జరిపారు. ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డికి టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికిని ప్రభుత్వం స్పందించకపోవడంతో పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఐదు లక్షల నిధులు తెచ్చి అభివృద్ధి చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆంఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసినందుకు నిరసనగా ఆపార్టీని వీడి బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులకు నిధులు లేక ప్రోటోకాల్ లేక ఎంతో కష్టపడి గెలువడం, తిరిగి దిగిపోవడమే తప్పితే తరువాయిగా మిగిలిందని అన్నారు. స్థానిక సంస్థలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారారని అన్నారు. సర్పంచ్‌గా, ఎంపీటీసీగా గెలువాలంటే ఎంతో కష్టపడితే తప్పా ఎన్నిక కాలేరని ఎన్నిక అయిన వారిని రాజ్యాంగం కల్పించిన గుర్తింపు కరువైందని అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలకే సర్వాధికారాలు ఉంటే అదే ప్రజలతో ఎన్నిక కాబడిన స్థానిక ప్రజాప్రతినిధులకు సరైన గుర్తింపు దక్కకపోవడం శోచనీయమని అన్నారు. టీఆర్ఎస్ వీడి బీజేపీలో చేరడానికి ముందుకు వచ్చిన ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డితో పాటు అవుశాపూర్ గ్రామ సర్పంచ్ వై. కావేరి, మర్పల్లిగూడ గ్రామ ఉప సర్పంచ్ ఎం. నరేశ్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, వై. మచ్చేందర్ రెడ్డి, మేడబోయిన రాజు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ వై. లక్ష్మారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు త్వరలో బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. ఘటకేసర్‌లో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేసి బీజేపీలో చేరనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీతో చర్చించడానికి విచ్చేసిన బీజేపీ నాయకుల్లో మాజీ ఎంపీటీసీ కరుణాకర్, కె. దామోదర్ రెడ్డి, పన్నాల ప్రతాప రెడ్డి తదితరులున్నారు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఊట్‌పల్లిలో చైన్ స్నాచింగ్

శంషాబాద్ ఆగస్టు13,ప్రభాతవార్త : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఉట్‌పల్లిలో ఓ మహిళ మెడలో నుండి బంగారు గొలుసు లాక్కొని దొంగ పరారయ్యాడు.ఈ సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉట్‌పల్లి వార్డులో శనివారం జరిగింది.స్వప్న అనే మహిళ బట్టల వ్యాపారం నిర్వహిస్తుంది.గుర్తుతెలియని ఓ వ్యక్తి ఆమె దుకాణం వద్దకు వచ్చి నాలుగు బ్లౌజ్ పీసులు కావాలంటూ అడిగాడు.బ్లౌజ్ పీసులు తీసుకొని వచ్చి చూపిస్తుండగా ఆమె మెడలోని బంగారు చైన్ లాక్కొని పరారయ్యాడు.వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.అపరిచిత వ్యక్తులు వస్తే జాగ్రత్తగా ఉండాలని మెడలో బంగారు గొలుసులు ధరించేవారు నిండుగా కొంగు వేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముందుకు నడవాలి

స్వతంత్ర్య వజ్రోత్సవ ర్యాలీలో మంత్రి

విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఫ్రీడమ్ ర్యాలీ కప్ సందర్భంగ మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హరీశ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యాంసన్, లింగ్యానాయక్, పలువురు అధికారులు

మహేశ్వరం, ఆగస్టు 13, ప్రభాతవార్త : స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మీర్‌పేట్ కార్పోరేషన్ పరిధిలో విద్యార్థులు నిర్వహించిన భారీ ర్యాలీలో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పాల్గొన్నారు. 75మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ, వందే మాతరం, స్వతంత్ర్య భారత్ మాతకి జై అంటూ నినాదాలు ఇస్తూ వందలాది మంది విద్యార్థులు, యువకులు, నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. సంద చెరువు కట్ట మీద ఉత్సహ భరిత వాతావరణంలో త్రివర్ణ రంగుల బెలూన్లను విద్యార్థులతో కలిసి గాలిలోకి వదిలిన మంత్రి సబితాఇంద్రారెడ్డి వజ్రోత్సవాల కవాతును ఘనంగా నిర్వహించి దేశ ఐక్యమత్యాన్ని విద్యార్థులు, ప్రజలు వెలుగెత్తి చాటారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్లు గడుస్తున్న వేళ మన తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు జరపాలని సీఎం కేసీఆర్ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి 15రోజుల కార్యాచరణ రూపొందించారన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ వారి వీర గాథలు భవిష్యత్తు తరాలకు తెలిసేలా రాష్ట్రంలో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ సినిమాను విద్యార్థులకు 552 సినిమా హాళ్లలో ఉచితంగా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావాలు నింపటానికి, దేశ భక్తి పెంపొందించేలా కృషి చేస్తున్నటుల తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలందరి ముఖాల్లో చిరునవ్వుల ఉండేలా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, స్వాతంత్ర్య ఫలాలు పేదల దరికి చేరాలన్నదే సీఎం కేసీఆర్ అభిమతం అన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, కార్పోరేషన్ల అధ్యక్షులు కామేష్‌రెడ్డి, రాంరెడ్డి, కార్పోరేటర్లు, నాయకులు, లార్డ్స్ విద్యాసంస్థల చైర్మెన్ బీరప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాలో

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 13, ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముందుకు నడవాలని, మహాత్మాగాంధీ ఉద్యమానికి స్ఫూర్తి నింపిన ప్రధాత అని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా అధికారులు, విద్యార్థులు, యువకులు,క్రీడాకారులు ఫ్రీడమ్ కప్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగ దళితబంధు లబ్దిదారులు ప్రత్యేకంగ ప్రదర్శనగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగ సిఎం కెసిఆర్ ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ ప్రతినిత్యం కార్యక్రమాలు నిర్వహించేలా చేశారని అన్నారు. 8వ తేదీ నుంచి 22వరకు వజ్రోత్సవాలను ప్రతి రోజు ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గర్వకారణమన్నారు. ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగ తీసుకుని ముందుకు సాగాలని వారు చూపిన బాటలో పయనించాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు తప్పకుండా గాంధీ చిత్రాన్ని వీక్షించాలని సూచించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయులని అన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ధైర్యంగా ముందుకు నడవాలని కలెక్టర్ అన్నారు. ఆ తరువాత బెలూన్‌లను వదిలారు. విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులు, ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీలో వందేమాతరం, భారతమాతకీజై. సారే జహాసే అచ్ఛా హిందుస్తాన్ హమారా అనే నినాదంతో మార్మోగింది. జిల్లాలో వజ్రోత్సవాల కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయని, వేడుకలను సంబరాలను విజయవంతం చేయాలని కలెక్టరన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్యాంసన్, లింగ్యానాయక్, జడ్పీసిఇఓ దేవసహాయం, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి బాలాజీ, వినోదన, డిఇఓ విజయకుమారి, డిఐఇఓ కిషన్, డిఐఎస్ఓ బలరాం, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

..నేడు జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో జానపద కళాకారుల ప్రదర్శన

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఈ నెల 14వ తేదీన ఆదివారం జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో జానపద కళాకారుల ప్రదర్శన, సాయంత్రం జిల్లా కేంద్రాల్లో బాణసంచా వేడుకలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారథి సమన్వయంతో జానపద కళాకారుల ప్రదర్శనలు జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ప్రదర్శనలు నిర్వహిస్తారని అన్నారు. యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా సంబంధిత శాఖల అధికారులు చూడాలని సూచించారు. ఆదివారం సాయంత్రం జిల్లాకేంద్రంలో బాణసంచా వేడుకలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవం చేసేలా చూడాలని అధికారుకు కలెక్టర్ సూచించారు.

వజ్రోత్సవాల సందర్భంగ బెలూన్స్‌ను గాలిలోకి వదిలిన కలెక్టర్ హరీశ్,పాల్గొన్న అధికారులు

నూతన కలెక్టరేట్ ప్రారంభానికి ఏర్పాట్లు ముమ్మరం

-17న సిఎం కెసిఆర్ బహిరంగ సభ కోసం భూమి చదును

-రోడ్లకు ఇరువైపుల క్లీనింగ్..

పూల,పచ్చని మొక్కలు నాటుతున్న వైనం

మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగ సిఎం కెసిఆర్ బహిరంగసభ కోసం భూమి (గ్రౌండ్) చదును పనులు ముమ్మరంగ సాగుతున్న దృశ్యం

అంతాయిపల్లిలోని జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగ ఉన్న దృశ్యం

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 13, ప్రభాతవార్త మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల భవనాన్ని ప్రారంభించటానికి ఈ నెల 17వ తేదీన సిఎం కెసిఆర్ విచ్చేస్తున్నందున కలెక్టరేట్ ముందుగల గ్రౌండ్‌లో భారీ బహిరంగసభ నిర్వహించటానికి భూమి చదును పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో నిర్మించిన జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ విచ్చేస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం, శామీర్‌పేట మండల, తూంకుంట మున్సిపాల్టీ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వివిధ విభాగాల కార్యాలయ గదులను కూడ సిద్ధం చేస్తున్నారు. కలెక్టరేట్ ఆవరణలో రోడ్లకు పక్కన మొక్కలను, పూలమొక్కలను అలంకరణగ ఉండే మొక్కలను నాటుతున్నారు. అంతాయిపల్లి నుంచి కలెక్టరేట్ వైపునకు, తూంకుంట నుంచి కలెక్టరేట్ వైపునకు, ఉప్పరిపల్లి నుంచి కలెక్టరేట్ వైపునకు రోడ్లకు ఇరువైపుల మున్సిపాల్టీ, అధికారులు, సిబ్బంది, మండల, గ్రామపంచాయతీల అధికారులు, సిబ్బంది పాల్గొని శుభ్రం చేస్తున్నారు. అయితే శనివారం మధ్యాహ్ననం కూడ మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ కూడ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కీసర ఆర్డీఓ రవి ఏర్పాట్ల పనులను దగ్గర ఉండి చేయించటం జరుగుతుంది. అదే విధంగ తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కమిషనర్ జైతురామ్ నాయక్, సంబంధిత అధికారులు, సిబ్బంది కూడ ఏర్పాట్లను చూస్తున్నారు. నూతన కలెక్టరేట్ భవనంను సిఎం కెసిఆర్ ప్రారంభించటానికి విచ్చేస్తున్నందున జిల్లా నుంచి సుమారు 10వేల మంది వరకు సమీకరించటానికి, బహిరంగసభలో పాల్గొనటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమా నికి వచ్చే వారి కోసం కలెక్టరేట్ సమీపంలో పార్కింగ్‌ను కూడ ప్రత్యే కంగ ఏర్పాట్లు చేస్తున్నారు.

పెద్ద చెరువులో ఘనంగా తెప్పోత్సవం

-పర్యాటక కేంద్రంగా ఇబ్రహీంపట్నం చెరువును తీర్చిదిద్దుతాం
-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తెప్పోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివవారం తెప్పోత్సవం, గంగమ్మకు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథాగా టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పెద్ద చెరువులో 31ఫిట్ల మేర వరద నీరు చేరి నిండు కుండలా తలపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.సుమారు 26ఏళ్ల తరువాత చెరువులో భారీ ఎత్తున నీరు వచ్చిందన్నారు.రూ.15 కొట్లతో చెరువుకు నీరు వచ్చె కాలువలను బాగు చేయడంతో పాటు పెద్ద వాగుపై వంతెన నిర్మాణం చేయడంతో నీరు చేరుతుందన్నారు.పెద్ద చెరువును పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వానికి రూ.12కొట్లతొ ప్రతిపాధనలు పంపామని తెలిపారు. చెరువులొ బోటింగ్,హోటల్ ఏర్పాటు చేసి మిని ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతామన్నారు.ఈ విషయంపై ఇప్పటికే మంత్రులు కేటిఆర్,శ్రీనివాస్ గౌడ్‌లతో చర్చించామని చెప్పారు.నియోజకవర్గంలోని అన్ని చెరువులు నిండుకుండలా మారాయని దీంతో భూగర్భ జలాలు,బోరు బావుల్లొ నీరు పెరిగిందని పంటలతో పచ్చదనంతో నియోజకవర్గం కళకళలాడుతొందని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సెన్ స్రవంతి,వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,కౌన్సిలర్లు,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి,గంగపుత్ర సంఘం నాయకలు భీంరావు, రాములు, శ్రీనివవాస్ తదితరులున్నారు.

ఉత్సాహంగా ఫ్రీడమ్ ర్యాలీ

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ నిఖిల

ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిఖిల, ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : 75ఏళ్ల స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా వికారాబాద్‌లో ఫ్రీడమ్ ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. వజ్రోత్సవాలలో భాగంగా శనివారం వికారాబాద్ పట్టణంలోని ఎమ్మార్పీ చౌరస్తా నుండి బ్లాక్ గ్రౌడ్ వరకు నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీని జిల్లా కలెక్టర్ నిఖిల జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌లతో పాటు జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివి పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ హనుమంతరావు, డిటిడబ్ల్యూఓ కోటాజి, ఎస్సీ కార్పోరేషన్ అధికారి మల్లేశం, బీసీ వెల్ఫేర్ అధికారి సుధారాణి, డిడబ్ల్యూఓ కె.లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో శనివారం మండలంలోని వెంకటాపూర్‌కు చెందిన లబ్ధిదారులకు దళితబంధు పథకం కింద మంజూరైన వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్, ఎంపిడిఓ అరుణ

త్యాగ ధనుల పోరాట ఫలితమే 75ఏళ్ల స్వాతంత్రం

-ఆజాదికా గౌరవ పాదయాత్రలో వీర్లపల్లి శంకర్ స్పష్టం

నందిగామ ఆగస్టు13,ప్రభాతవార్త : ఎంతో మంది త్యాగ ధనుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని,నాటి స్వాతంత్రోధ్యమంలో కాంగ్రెస్ నేతలు పాత్ర చాల గోప్పదని,ఆ మహనీయులను స్మరించడం ప్రతి భారతీయుని ప్రధాన కర్తవ్యమని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఎఐసిసి పిలుపుమేరకు,టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో ఆజాదీక గౌరవ్ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో బుగ్గోనిగూడ, బండోనిగూడ,చేగూరు,నర్సప్పగూడ ,నందిగామ,మేకగూడ,రంగాపూర్,చాకలధని గుట్ట, తండాలలో పాదయాత్ర నిర్వహించారు.స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన మహనీయులను స్మరిస్తూ వారికి జెజెలు కోడుతూ ముందుకు సాగారు.నందిగామలో జరిగిన పాదయాత్రలో వీర్లపల్లి శంకర్ మాట్లాడారు..అన్ని రంగాలలో వెనకబడిన తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కోసమే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రమిచ్చిందని గుర్తు చేశారు.ఇచ్చిన తెలంగాణలో అభివృద్ధిని తుంగలో తోక్కి దోచుకోవడం,దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవ చేశారు.నాడు కుల మతాలకతీతంగా స్వాతంత్ర్యం సాధించుకుంటే నేడు బిజెపి ఆధ్వర్యంలో మోడి ప్రభుత్వం దేశంలో మతాల పేరుతో ప్రజలు మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు.దేశంలో అన్ని మతాల వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు.ఆజాదీక గౌరవ్ పాదయాత్రలో వీర్లపల్లికి అడుగుడుగున జనం బ్రహ్మరథం పట్టారు.ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,రైతు అధ్యక్షుడు కృష్ణారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్‌రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,నాయకులు దేపల్లే శంకరయ్య గౌడ్, కావలి కృష్ణ,పసుల బుచ్చయ్య,మంకాల శ్రీశైలం,అంజి యాదవ్,సింగారం దర్శన్, సీతారాం,చెగూరు సతీష్,బండ శ్రీశైలం,బుగ్గ శ్రావణ్,మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి,సూక్యనాయక్,రూప్లనాయక్,పాత్లవత్ శ్రీను నాయక్,జ్ఞానేశ్వర్,విఘ్నేష్ రెడ్డి,బి.జంగయ్య గౌడ్,లింగారెడ్డిగూడ,అశోక్,చించోటి కృష్ణగౌడ్,పిట్టెల రాములు, అంతయ్య,మహిళలు,గిరిజనులు,మైనార్టీ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో శ్రావణమాస పూజలు

-శ్రీవెంకటేశ్వర దేవాలయంలో వైభవంగా లక్షతులసి అర్చన
-శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

శ్రీవెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



కొడంగల్,ఆగస్టు 13ప్రభాతవార్త హిందువులు అత్యంత పవిత్రంగా భావించే శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలతో శ్రావణ శోభ సంతరించుకుంది.ఉపవాస దీక్షలతో భక్తులు దేవాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో శ్రావణమాస పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి.శ్రావణమాసం మూడవ శనివారంను పురస్కరించుకొని ఆలయంలో లక్ష తులసి అర్చన కార్యక్రమం భక్తుల కొలహలం మద్య ఘనంగా కొనసాగింది.శనివారం స్వామి వారికి విశేష అలంకరణలతో పూజలు నిర్వహించ గా కొడంగల్ పరిసర గ్రామాల ప్రజలతో పాటు తాండూర్, పర్గి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం నుంచే ఆలయ అర్చకులు,25 మంది వేద పండితులు లక్ష మంది గోత్రనామాలతో నిరంతర పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవలతో మొదలు కుంకుమార్చన,అభిషేకం తదితర పూజలను నిర్వహించారు.లక్ష తులసి అర్చన కార్యక్రమంలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.కాగా శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన లక్ష తులసి అర్చన పూజల్లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా ఎన్‌సిసి విద్యార్థులు తగు భద్రత ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామస్వామితో పాటు వేదపండితులు అక్కి శ్రీనివాసామార్తి, జయతీర్థాచారి ,కిట్టుస్వామి,దొండెరావు జ్యోషి,వెంకట స్వామి,జనార్దన్‌లతో పాటు ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, వెంకట్‌రత్నం, నందారం మధు పాల్గొన్నారు. అభయాంజనేయ స్వామి **ఆలయంలోః** శ్రావణమాసం మూడవ శనివారంను పురస్కరించుకొని స్దానిక అభయంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి విశేష అలంకరణలతో అభిషేక పూజల్లో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.స్వామివారి అభిషేక పూజలు భక్తుల కొలహలం మద్య వైభవంగా నిర్వహించారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ ఘటం ఊరేగింపు

ఘట్‌కేసర్, ఆగస్టు 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో శనివారం శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం ఘటం ఊరేగింపు ఘనంగా జరిగింది. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఘటాన్ని డప్పుశబ్దాల మధ్య ఊరేగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ విచ్చేసి అమ్మవారికి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు ముల్లి రాజుయాదవ్, నాయకులు బర్

స్వాతంత్ర్య పోరాటయోధుల జీవిత ఆశయ సాధనకు కృషి చేయాలి

అన్నోజిగూడలో నిర్వహించిన స్వతంత్ర్య వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పీర్జాదిగూడ వజ్రోత్సవ ర్యాలీలో మంత్రి మల్లారెడ్డి, కలెక్టర్ హరీష్, మేయర్ జక్క వెంకటరెడ్డి

ఘట్‌కేసర్ మండలంలో

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడిన యోధుల ఆశయాల సాధన కొరకు యువత కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం స్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఎన్‌టీపీసీ చౌరాస్తా నుండి పేట్రోల్ పంపు వరకు 75 మీటర్ల పొడవు కల్గిన జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల జీవన పోరాటమే మనకు స్వేచ్ఛ సాతంత్ర్యం లభించిందని అన్నారు. నేడు 75 సంవత్సరాల స్వాతంత్ర్యం జరుపుకోవడానికి ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ పోచారం మున్సిపాల్టి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి దాదాపు వెయ్యి మందికి పైగా నాయకులు ప్రజలు, విద్యార్థులకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి 750 బెలూన్లను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ అర్ర సురేశ్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, ఎస్. సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, బి. సత్తిరెడ్డి, నల్లవెల్లి మురళీ, బి. రాజేశ్వర్ రెడ్డి, గోవింద్ నాయక్, కొంతం రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొర్రెములలో : ఘట్‌కేసర్ మండలంలోని కొర్రెములలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా నాయకులు, అధికారులు, ప్రజలు విద్యార్థులతో కలిసి జాతీయ జెండా చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కార్యదర్శి కవిత యాదవ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్ పాల్గొన్నారు.

నాగారంలో

నాగారం ఆగస్టు13,ప్రభాతవార్త : భారత దేశ 75వ స్వాతంత్ర (వజ్రోత్సవ) వేడుకల్లో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ఫ్రీడమ్ 2కె రన్ ర్యాలీని నిర్వహించారు. శనివారం 9,18వ వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కాలనీల ప్రజలు మరియు అనుపబ్లిక్ స్కూల్ విద్యార్థులతో కలిసి ఫ్రీడమ్ ర్యాలీని స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంగ హరి

గుండ్లపోచంపల్లిలో నిర్వహించిన వజ్రోత్సవ ర్యాలీ

బాబు, చిన్నం రాజు సతీష్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, తివారీ, బాబు వార్డు ప్రజలు, 9వ వార్డు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కొత్త గోపాల్ రెడ్డి, నర్సింహా, సారా బాలరాజ్, చెండి శ్రీనివాస్, మాల్‌రెడ్డి, సతీష్ రెడ్డి, నాగరాజు, యాదయ్య, కోమిరెల్లి వీరారెడ్డి, ఏనుగు రమణరెడ్డి, సారా యాదగిరి, సెల్వం, నరహరి రెడ్డి, అఖిల్ రెడ్డి, రజిత, మౌనిక, అరవింద్, లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో

మేడిపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: పీర్జాదిగూడ నగరంలో శనివారం స్వతంత్ర భారత వజ్రోత్సవ ర్యాలీ కన్నుల పండువగా జరిగింది. నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. త్రివర్ణ పతాకాలు చేతబూనిన వందలాది మంది విద్యార్థులు, నగర పౌరులు, టీఆర్ఎస్ నాయకులతో స్థానిక సెట్విన్ సెంటర్ నుంచి డెకత్లాన్ వరకు కొనసాగిన వజ్రోత్సవ ర్యాలీ ఆద్యంతం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జాతీయ నాయకులు వేశధారణలో చిన్నారులు అభినయం, భారతదేశ చిత్రపటం ఆకారంలో వారు నిలబడి వందనం చేశారు. అనంతరం చిన్నారుల అభినయాన్ని తిలకించిన మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్, మేయర్ జక్క వెంకటరెడ్డిలు చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి. రామకృష్ణారావు, డిసిపి రక్షితా కె మూర్తి, ఏసిపి నరేష్‌రెడ్డి, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కె. సుభాష్‌నాయక్, మద్ది యుగందర్‌రెడ్డి, తూంకుంట్ల ప్రసన్నలక్ష్మి శ్రీధర్‌రెడ్డి, బొడిగె స్వాతికృష్ణగౌడ్, అలువాల సరిత, బచ్చ రాజు, పిట్టల మల్లేష్, కౌడె పోచయ్య, మదుసూధన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్‌రెడ్డి, రాందాస్‌గౌడ్, బండారి రవీందర్, పప్పుల అంజిరెడ్డి, తూంకుంట్ల శ్రీధర్‌రెడ్డి, బండి సతీష్‌గౌడ్, వీర మల్ల సత్యనారాయణ, జావెద్‌ఖాన్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మల్లం వెంకటేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో

మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త : స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమంలోభాగంగా మేడ్చల్ మున్సిపాలిటిలో శనివారం ఉదయం వజ్రోత్సవ ర్యాలీ నిర్వయించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి ప్రారంభించిన ఈ ర్యాలీ పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయం నుంచి పలు వీదుల మీదుగా విద్యార్థులతో పెద్ద ఎత్తున త్రివర్ణ పథాకాలు, బెలూన్లతో నినాదాలు చేస్తు ఆకర్శనీయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కమిషనర్ అహ్మద్ సఫీఉల్లా, సీఐ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లుహరికృష్ణ, శివకుమార్, దేవ, గణేష్, నర్సింహస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, నాయకులు శేఖర్‌గౌడ్, నర్సింహరెడ్డి, నాగరాజు, సందీప్ గౌడ్, రవీందర్, నరేందర్, మున్సిపల్ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో :

స్వతంత్ర్య భారత వజ్రోత్సవ సప్తాహ వేడుకలు గండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం మున్సిపాలిటిలో వజ్రోత్సవ ర్యాలీని నిర్వహించారు. స్థానిక లక్ష్మీనగర్ కాలనీ నుంచిప్రారంభించిన ఈ ర్యాలీ వివిద వార్డుల మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో నిర్వయించిన వజ్రోత్సవ ర్యాలీ

డబిల్‌పూర్ గ్రామంలో : మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామంల్వో స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో సర్పంచ్ గీత భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు 75 మీటర్ల జాయతీ జెండాను ప్రదర్శిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజ విజయనందరెడ్డిలు హజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌రాజమల్లారెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు భాగ్యరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు గౌస్, ఎంపిటీసీ హేమలత, ఉప సర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు హరిప్రసాద్, రామోదర్ రెడ్డి, స్వప్న శ్రీనివాస్, రేణుక, కొమ్ము శ్రీనివాస్, కవిత సుదర్శన్, కవిత, అశ్విని, నాయకులు అశోక్, శ్రీరాంరెడ్డి, రాజమల్లేష్, శ్రీనివాస్, గంగారాం, ప్రవీణ్‌కుమార్, నరేష్, ఆనంద్ బాబు, సురేష్, రాజశేఖర్, మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో

ఘట్‌కేసర్, ఆగష్టు 13, ప్రభాతవార్త: మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర భారతదేశమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ఘట్‌కేసర్‌లో శనివారం భారీర్యాలీ నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డితో పాటు ఘట్‌కేసర్ మున్సిపల్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వాకర్స్ అసోసియేషన్, కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. యంనంపేట్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ శివారెడ్డి గూడ మీదుగా రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. జాతీయ జెండాలు చేతబూని వందేమాతరం, భారత్‌మాకిజై అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. వాసవీటర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి మాట్లాడుతూ అందరిని ఉత్సాహ పరిచారు. వజ్రోత్సవాల్లో ప్రభుత్వం నిర్దేశించిన రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విజ్ఞాన్, శ్రీచైతన్య కళాశాలలు, విద్యాకిరణ్‌హైస్కూల్ విద్యార్థులు పొడవైన జాతీరజెండా పట్టుకొని ర్యాలీలో ప్రదర్శిస్తూ సాగారు. ఈసందర్భంగా సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్, సిఎంఆర్ హెల్తోసిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ ఎన్.వసంత, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి, ఎంపిడిఓ వై.అరుణ, నయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, మాజీఎంపిపి-మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు సమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా సభ్యులు డొంకెన భిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, సర్పంచులు ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్, బైరు రమాదేవి, కొంతం వెంకట్‌రెడ్డి, నిరుడి గీతా శ్రీనివాస్, కాలేరు సురేశ్, మాజీ సర్పంచులు బైరు రాములుగౌడ్, బట్టె శంకర్, ఒరుగంటి కవిత, మెడబోయిన వెంకటేశ్, చిలుగూరి సాయిలు, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, మంకం రవి, నాగులపల్లి రమేశ్, మాజీ మార్కెట్ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, ఉపసర్పంచులు ఉప్పు లింగేశ్వరరావు, ఎలసాని అయిలయ్యయాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, సల్లూరి

ఘట్‌కేసర్‌లో వజ్రోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

తూంకుంట మున్సిపాల్టీలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పాల్గొన్న కమిషనర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, సిబ్బంది తదితరులు

శామీర్‌పేటలో ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ జి.వాణి, సర్పంచు వి.బాలమణి, కార్యదర్శి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు

నాగజ్యోతి, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, బండారి వసంత, కుతాడి రవీందర్, సోసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ టిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మైసమ్మగుట్ట డైరక్టర్లు కందకట్ల పద్మారెడ్డి, బొక్క జంగారెడ్డి, నాయకులు బర్ల హరిశంకర్, దొంకెన శంకర్‌గౌడ్, చింతపంటి లింగంయాదవ్, బర్ల దేవేందర్, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, పైళ్ల అండాలు, ఈశ్వర్, బొడిగె శ్రీనివాస్‌గౌడ్, దేశం శ్రీరాములుగౌడ్, బట్టె లక్ష్మణ్‌రావు, అల్లం శంకర్, శ్రీనివాస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాలిటీ రెండు మండలాల్లో

శామీర్‌పేట, ఆగస్టు 13, ప్రభాతవార్త : తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని 1,4,5,6,7వార్డులలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమం జరిగింది. శనివారం స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని వివిధ వార్డులలో ఫ్రీడమ్ రన్ జాతీయ జెండాలతో కార్యక్రమం కొనసాగింది. దీనిలో మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కమిషనర్ జైతురామ్‌నాయక్, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు. శామీర్‌పేట గ్రామంలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమం శనివారం జరిగింది. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఫ్రీడమ్ రన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ జి.వాణి, గ్రామ సర్పంచు వి.బాలమణి, పంచాయతీ కార్యదర్శి శశికుమార్, ఉపసర్పంచు ఎన్.రమేశ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, టిఆర్ఎస్ నాయకులు ఎండి.అజ్జల్‌ఖాన్, పలువురు నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రీడమ్ ర్యాలీ, బెలూన్స్‌ను గాలిలోకి వదిలే కార్యక్రమం శనివారం జరిగింది. పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఫ్రీడమ్ రన్ కార్యక్రమం, బెలూన్స్ వదిలే కార్యక్రమం శనివారం జరిగింది. దీనిలో ఎంపిపి వి. హరికమురళీగౌడ్, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధి కారులు, యువకులు, విద్యార్థులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఈటలకు జాతీయ జెండాను అందజేసిన సర్పంచ్

జాయతీ జెండాతో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, పూడూర్ గ్రామ

మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త : హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు పూడూర్ గ్రామ ఉప సర్పంచ్ బాబు యాదవ్ జాతీయ జెండాను అందజేశాడు. మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో శనివారం ఇంటింటికి జెండాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ గ్రామ శివారులో నివాసం ఉంటున్న ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఈ జెండాను ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమా, గ్రామ ఉప సర్పంచ్‌వెంకటేష్, వార్డు సభ్యుడు శ్రీకాంత్, నాయకులు శంకర్, దేవేందర్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో నేడు గడిమైసమ్మ తల్లి బోనాలు

మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త : మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ తల్లి బోనాలు నేడు నిర్వయించనున్నారు. మేడ్చల్‌లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల అమ్మవారి బోనాల జాతరకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కనబారీ స్వాగత తోరణాలు, అమ్మవారి విగ్రహ ప్రతిమలను దీపాలంకరణతో నెలకొల్పారు. ఆలయాన్ని కూడ విద్యుత్ దీపాలతో అలంకరించారు. నేడు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిపి సాయం త్రం భోనాల ఊరేగింపు ఉంటుందని నిర్వహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని కమిటిసభ్యులు కోరారు.

శారీర దారుఢ్యానికి ఆటలు అవసరం

మేడిపల్లి ప్రింట్‌మీడియా క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు

మేడిపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: ఆటలు మానసిక ప్రశాంతతతో పాటుగా శారీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయని పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కాచవాని సింగారం గ్రామ సర్పంచ్ కొతం వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మేడిపల్లి మండల ప్రింట్ మీడియా కమిటీ(టీయూడబ్ల్యూజె-ఐజెయూ) ఆధ్వర్యంలో 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని క్రికెట్ పోటీలను నిర్వహించారు. కాచవాని సింగారంలోని బాబురావు సాగర్ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన ఈ పోటీల్లో ప్రసిడెంట్, వర్కింగ్ ప్రసిడెంట్, కార్యదర్శి జట్ల మద్యన పోటీ జరుగగా, పోటీలను స్థానిక సర్పంచ్ కొంతం వెంకట్‌రెడి ప్రారంభించారు. నువ్వానేనా అనేరీతిగా జరిగిన ఈ పోటీల్లో విజేతగా కార్యదర్శి కల్కూరి ఎల్లయ్య టీమ్ నిలువగా, ద్వితీయ విజేతగా వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్లెంకి జయపాల్‌రెడ్డి టీమ్ నిలిచింది. తృతీయ స్థానంలో ప్రెసిడెంట్ సంకూరి మురళి టీమ్ నిలిచింది. విజేతలకు పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి బహుమతులను అంజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కొత్త రవిగౌడ్, కాంగ్రెస్ పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు కె.సుభాష్‌నాయక్, బచ్చ రాజు, పిట్లల మల్లేష్, మదుసూధన్ రెడ్డి, నాయకులు పప్పుల అంజిరెడ్డి, జావెద్‌ఖాన్, సత్యనారాయణ, నుగు మనోరంజన్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించిన అధికారులు

(వార్త కథనానికి స్పందన)

మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త : మంత్రి ఇలాఖాలో వెలుగని వీధి లైట్ల శీర్షికకు అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. గుండ్లపోంచంపల్లి మున్సిపాలిటిలో లక్షలు పోసి ఏర్పాటు చేసిన వీధి లైట్లు నాసిరకంతో ఉండటంతో మసకబారిపోయాయనివార్తలో ప్రచురించిన కథనాలనికి స్పందన లభించింది. మంత్రి మల్లారెడ్డి తనునివాసంగా చెప్పే గుండ్లపోచంపల్లిలో గత కొన్ని నెలల క్రితం 40 లక్షలతో ఏర్పాటు చేసిన వీది లైట్లనె మంత్రి చేతుల మీదుగా ప్రారంభించగా అవి మున్నాళ్ల ముచ్చటగా మారాయి. ఈ సమస్యపై వార్తలో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు లైట్లను మరమత్తులు చేపట్టిసమస్యను పరిస్కరించారు. దీంతో మున్సిపల్ ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు : కలెక్టర్ హరీశ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 13, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఈ నెల 15న స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సూచించారు. జిల్లా వ్యాప్తంగ 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంబరాలను కలెక్టరేట్ పేరెడ్ గ్రౌండ్‌లో నిర్వహించటం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్దం చేయాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం 10గంటల నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఉదయం 10.22గంటలకు రాచకొండ పోలీస్ కమిషనర్, 10.25గంటలకు కలెక్టర్ విచ్చేయనున్నారు. 10.28గంటలకు ముఖ్య అతిథి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి 10.30గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. 10.35గంటలకు పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆ తరువాత 10.40గంటలకు మంత్రి సందేశం ఉంటుందన్నారు. 11గంటలకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. 11.30గంటలకు ఆయా శాఖల ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి అవార్డుల ప్రధానం, అనంతరం 11.55గంటలకు వందన సమర్పన కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజలందరూ ఒకేసారి సామూహిక జాతీయ గీతాలాపన చేయాలి

మొయినాబాద్ ఆగస్టు 13, ప్రభాతవార్త : ప్రజలందరు ఒకేసారి సామూహిక జాతీయ గీతాలాపన చేయాలని మొయినాబాద్ ఇన్స్పెక్టర్ లక్ష్మి రెడ్డి అన్నారు, 75 ఏండ్ల స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఈ నెల 16వ తేదిన ఉదయం 11:30 నిమిషాలకు దేశమంతటా సామూహిక గీతాలాపన కార్యక్రమం ఉన్నందున దేశం పై ఉన్న ప్రేమా భక్తిని చాటుకునే ఈ సందర్భాన్ని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున ప్రజలందరు పాల్గోనాలని కోరారు, భారతదేశం అంటేనే అన్ని సంస్కృతలకు నిలయం అన్నారు, ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వ కలిగిన ఒకే ఒక దేశం మన భారత దేశం, ఒకే దేశం, ఒకే మాటా, ఒకేటైంలో ప్రపంచం మొత్తం దేశం వైపు చూసేలా ఈ వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమాన్ని దేశమంతా కలిసి ఒకే సారి సామూహికంగా జాతీయ గీతాలాపన చేయాలని మండలంలోని ప్రజలందరు ఒకేదాటి పైకి వచ్చి తమ వంతు బాద్యతగా తీసుకోని విజయవంతం చేయాలని తెలిపారు,

75వ స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆటల పోటీలు

మొయినాబాద్ అగస్టు 13, ప్రభాతవార్త : 75 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నారు, స్వాతంత్ర వజ్రోత్సవాల్లను పురస్కరించుకోని ఈ నెల 17 బుధవారం ఉదయం 9 గంటలకు జోనల్ స్థాయిలో బాల, బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు జోనల్‌స్థాయిలో భాగంగా గండిపేట్, శంషాబాద్, రాజేంద్రనగర్, మొయినాబాద్ మండలాల నుంచి బాల, బాలికలు పాల్గోనాలని తెలిపారు. నిర్వహించే క్రీడలు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షట్‌పుట్, చెస్, మొదలైనటువంటి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ప్రతి మండలం నుండి ఈ పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గోనాలని తెలిపారు, క్రీడాలు నిర్వహించే స్థలం మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించ బడుతున్నారని అన్నారు, ఈ ఆటల పోటీలు మండల విద్యాధికారి రాంరెడ్డి, వెంకటయ్య పర్యావేక్షణలో నిర్వహించ బడునని అన్నారు, ఇంకా వివరాల కోరకు బాల స్వామి రెడ్డి, ని సంప్రదించాలని తెలిపారు, సంప్రదించాల్సిన ఫోన్ నెం 9866706459

కాంగ్రెస్ ఆజాదికా గౌరవ్ పాదయాత్ర

నర్సప్పగూడలో ఆజాదికా గౌరవ్ పాదయాత్రలో వీర్లపల్లికి రాఖీలు కడుతున్న మహిళలు

ఆజాద్ కా గౌరవ్ పాదయాత్ర నిర్వహిస్

ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

చేవెళ్లలో ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఎసిపి రవీందర్‌రెడ్డి,సిఐ వెంకటేశ్వర్లు

వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చేవెళ్ల మండలంలో

చేవెళ్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త : జాతీయ భావంను యువత అలవర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు.75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం సత్యసాయి గ్రామర్ హైస్కూల్, కెజిబివి పాఠశాల, చేవెళ్ల పోలీసులు చేవెళ్ల బస్ స్టాండ్ నుండి మార్కెట్ యార్డు వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ జాతీయ బావంను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపోందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎసిపి రవీందర్‌రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ-1 అబ్దుల్ అయ్యూం,ఎస్ఐ-2 ప్రదీప్‌కుమార్‌ల డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, ఎంపిపి మల్గారి విజయ లక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ ఎంపిపి శివప్రసాద్,చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, మల్గారి రమణారెడ్డి, రంగారెడ్డి,వీరస్వామి, నర్సింలు, శ్రీకాంత్‌ముదిరాజ్, సర్పంచులు సురేందర్, మోహన్‌రెడ్డి,తలారం నర్సింలు,నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ మండలంలో

కొత్తూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15రోజుల పాటు నిర్వహించే స్వాతంత్ర్య భారత వజ్రోత్సవం వేడుకల్లో కొత్తూర్ మున్సిపాలిటీ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. కొత్తూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థుల ర్యాలీ ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ ప్రజలు విద్యార్థులతో కలిసి మున్సిపాలిటీ పురవీధుల్లో తహసీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, సీఐ బాల్‌రాజ్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్ ర్యాలీ నిర్వహించి ట్రై కలర్ బెలూన్స్ ఎగరవేశారు. అనంతరం 75మంది స్వాతంత్ర్య సమరయోధుల పేర్లతో హోరేత్తారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... భావితరాల వారికి స్ఫూర్తినిచ్చేలా వినూత్న ప్రక్రియలో కొనసాగుతున్న వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ దోలీ రవీందర్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, సోమ్లానాయక్, మాదారం నరసింహ్మగౌడ , అనితశ్రీనివాస్ గౌడ్, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరాంరెడ్డి, బాల్‌రాజ్, గోవిందర్‌రెడ్డి, లక్ష్మయ్య, రవినాయక్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనుచారి, సిటీకేబుల్ వెంకటేష్, దాసరి నరసింహ్మ, హన్మంత్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, బండి శ్రావణ్, జంగగళ్ల ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కేశంపేట్ మండలంలో

ఆజాద్ అమృత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలు వాడవాడల్లో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం కేశంపేట్ మండల కేంద్రంలో జడ్పీటీసీ తాండ్ర విశాల ఆధ్వర్యంలో స్వతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు అంబరాన్ని అంటుకున్నాయి. ఈ వజ్రోత్సవ వేడుకల్లో విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా జాతీయ పతాకాన్ని చేతబట్టి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ, దేశభక్తి గీతాలు పాడుతూ, జాతీయ సమైఖ్యతను పెంపొందించే నినాదాలు చేస్తూ మండల కేంద్రంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముగింపులో బెలూన్లని ఎగరవేశారు.

షాబాద్ మండలంలో

షాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త : ఆజాధి కా అమృత్ మహోత్సవాల్లో మహోత్సవాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు నిర్వహించే స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడీవో అనురాధ, పోలీస్ ఇన్స్పెక్టర్ ఆశోక్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా శనివారం షాబాద్ మండల కేంద్రంలో ఆయా పాఠశాలల విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కంది-షాద్‌నగర్ లింక్ రహదారిపై విద్యార్థులతో కలిసి 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పిల్లలచే 75 ఆకారం వచ్చేలా కూర్చోబెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించి, దేశ చౌన్నత్యాన్ని చాటాలని గ్రామంలో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రేపరేపలాడలన్నారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుబ్రహ్మణ్యేశ్వరి, ఎంపీటీసీ ఆశోక్, నాయకులు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు ఉన్నారు.

షాద్‌నగర్ మండలంలో

షాద్‌నగర్, ఆగస్టు 13, (ప్రభాతవార్త) : స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో స్వతంత్ర్య సమరయోధులు, మహనీయుల స్మరించే కార్యక్రమాలు చేయడంతో యువతలో దేశభక్తి పెరిగి పునరుత్తేజంతో దూసుకుపోతారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ర్యాలీని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని పురవీదుల్లో పెద్ద ఎత్తున భారీ మువ్వన్నెల జెండాతో దేశభక్తి గేయాలతో నినాదాలతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ...ఎక్కడ చూసిన దేశభక్తి పెంపొందించే అంశాలతో షాద్‌నగర్ నియోజకవర్గంలో దేశభక్తి కళ నిండుకుందని ఎమ్మెల్యే అన్నారు. చిన్నారుల నుంచి వృద్దుల వరకు వజ్రోత్సవాలలో పాల్గొంటుండడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం వేడుకల్లో భాగంగా మువ్వన్నెల బెలూన్స్‌ను గాలిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో ఎసీపీ కుషాల్కర్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫరూఖ్‌నగర్ మండలంలో

అయ్యవారిపల్లిలో : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లిలో సర్పంచి లక్ష్మీరమేష్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా వజ్రోత్సవాల వేడుకలను జరుపుకున్నారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణకుమార్, ఉపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, గ్రామ పెద్దలు జి.రఘుపతిరెడ్డి, జి.అంన్‌రెడ్డి, పి.నరసింములు, గ్రామస్థులు శివకుమార్, జి.మోహన్‌రెడ్డి, ఎల్.భరత్‌రెడ్డి, కె.సత్యం, ఎం.యాదయ్య పాల్గొన్నారు.

కమ్మదనంలో : ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో సర్పంచి నర్సిములు ఆధ్వర్యంలో వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, గ్రామస్థులతో కలిసి గ్రామ పురవీధుల్లో వారోత్సవాల ర్యాలీ నిర్వహిస్తూ దేశభక్తి గేయాలతో చిన్నారులు సమరయోధులను స్మరించుకున్నారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వతంత్ర్యం తీసుకురరావడానికి ఎందరో మహానీయులు తమ ప్రాణాలనున దారపోశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఆశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలంలో

శంషాబాద్ ఆగస్టు13,ప్రభాతవార్త : శంషాబాద్ మండలం మున్సిపాలిటి పరిధిలో శనివారం యువతీ,యువకులు విద్యార్థినీ,విద్యార్థులు వివిధ పార్టీ నాయకులు ఉత్సాహంగా తిరంగా యాత్ర నిర్వహించారు.14వ.వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో భారత జాతీయ జెండాలను పట్టుకొని పాదయాత్ర చేశారు.దేశానికి స్వతంత్ర వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్వతంత్ర పోరాట స్ఫూర్తిని అందరూ అలమర్చుకోవాలని గోపాల్ యాదవ్ కోరారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారిని స్మరించుకునే అవకాశం మనకు దక్కిందని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి విద్యార్థిని విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.పురపాలక సంఘం పరిధిలోని వివిధ బస్తీలలో నినాదాలు చేస్తూ యాత్ర నిర్వహించారు.మనకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన స్వతంత్ర సమరయోధులను మహనీయులను మనందరం స్మరించుకోవాలని సుష్మామహేందర్ రెడ్డి కోరారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి డాక్టర్ ప్రేమ్ రాజ్,బిజెపి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ ,ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి,ప్రశాంత్ కుమార్,చెవెళ్ల మహేందర్ ,వంశీ యాదవ్,తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.మరోవైపు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున జెండాలను పట్టుకొని మున్సిపల్ పరిధిలోని ఊరేగింపు నిర్వహించారు.జాతీపిత మహాత్మా గాంధీ అహింసా పోరాటం ఉప్పు సత్యాగ్రహం పోరాటాల ద్వారా బ్రిటిష్ వారిని తరమి వేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ,వేణు గౌడ్,సంజయ్ యాదవ్, గడ్డం శేఖర్ యాదవ్,జెల్లపల్లి నరేందర్,మైలారం సులోచన, జహంగీర్,నసీరుద్దీన్,శ్రీధర్ యాదవ్,పాల్గొన్నారు.

కొందుర్గు మండలంలో

కొందుర్గు, ఆగస్టు 13, (ప్రభాతవార్త) : స్వాతంత్ర్య భారత వజ్రోత్సవల సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరెలా అందరూ కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ బుక్కాగేరి, వాల్మీకి నగర్, హరిజన్‌వాడ, మెయిన్ బజార్, గ్రామ పంచాయతీ, రజక వీధి, ముదిరాజ్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీల ద్వార బస్టాండ్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు 100 మీటర్ల పొడవుగల జాతీయ జెండాను చేతబట్టుకొని స్వాతంత్ర్య సమరయోధులకు జేజేలు కొట్టారు. ఆనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నందున ప్రజలకు వివరించి వారిని చైతన్య పరిచారు.

చౌదరిగూడెంలో... చౌదరిగూడెం మండల కేం ద్రంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సం యుక్తంగా విద్యార్థులతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించా రు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ జంగయ్య, యాదమ్మ, చౌరరిగూడెం ఎంపీడీఓ మహేష్‌బాబు, వైఎస్ ఎంపీపీ రాజే ష్‌పటేల్ ఖన్నా, సర్పంచులు ఆదిలక్ష్మీ యాదయ్య, నర్సిం హ్మారెడ్డి, లింగంగౌడ్, ఎంపీఓ లాలాయ్య, ఎంఈఓ కృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు నాయకులు మాణెయ్య, పి.గోపాల్, దర్గా రాంచందర్, జగదీశ్వర్‌గౌడ్, చిప్ప చంద్రశేఖర్, రామ కృష్ణా, వాసూరి, పంచాయతీ కార్యదర్శులు, ఆశ,అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

14వ.వార్డులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న గోపాల్ యాదవ్

అయ్యవారిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచి, తదితరులు

. పట్టణ పురవీధుల్లో భారీ మువ్వెన్నల ర్యాలీ

కొందుర్గులో మాట్లాడుతున్న ఎంపీడీఓ

స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా శనివారం ఆదిభట్ల మున్సిపాలిటి పరిధిలొ విద్యార్థులు,పోలీసులు,అధికారులు,రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ర్యాలి నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి.

చేవెళ్ల బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

-గ్రామ స్థాయిలో బిజెవైఎంను పటిష్ట చేయాలి

-బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు యాదష్ సూచన

అల్లాడి శ్రీనివాస్‌రెడ్డికి బిజెవైఎం చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్‌గా నియమక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు యాదేష్,జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్నోళ్ల రాంరెడ్డి

చేవెళ్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త : చేవెళ్ల అసెంబ్లీ నియోజకర్గం బిజెవైఎం కన్వీనర్‌గా అల్లాడ శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తున్నట్లు బిజెవైఎం జిల్లా అద్యక్షుడు యాదష్ తెలిపారు. శనివారం చేవెళ్లలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్నోళ్ల రాంరెడ్డితో కలిసి బిజెవైఎం చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్‌గా అల్లాడ శ్రీనివాస్‌రెడ్డికి నియమక పత్రంను అందజేశారు. బిజెవైఎంను గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు శాయశక్తుల పాటుపడుతాని నూతనంగా ఎన్నికైన బిజెవైఎం చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నమ్మకంతో తనకు పదవిని కట్టబెట్టిన జిల్లా నాయకులకు దన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో బిజెవైఎంను బలోపేతనం చేస్తామన్నారు. పార్టీ కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి ఉండి అంకిత భావంతో పనిచేస్తామన్నారు. నియోజకవర్గంలోని నాయకులను, కార్యకర్తలను కలుపుకుని సమస్యలపై ఉద్యమం చేస్తామన్నారు. చేవెళ్ల మండల బిజెవైఎం అద్యక్షుడు పత్తి సత్యానాయరణ బిజెవైఎం జిల్లా అద్యక్షుడు యాదేష్,స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, చేవెళ్ల మండల పార్టీ అదక్షుడు దేవర పాండురంగారెడ్డి,జిల్లా అద్యక్షుడు జంగారెడ్డి,బిజెవైఎం అసేంబ్లీ కన్వీనర్. మండల శాఖ కార్యదర్శి అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు కొండన్నోళ్ల రాంరెడ్డి, బిజెకపి సినియర్ నాయకులు అంజనేయుల గౌడ్, ప్రభాకర్, అద్దెట్ల శ్రీనివాస్, చేవెళ్ల మండల బిజెపి యువ మోర్చా అద్యక్షుడు పత్తి సత్యనారాయణ,బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నితీష్‌రెడ్డి,జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యుడు చీర శ్రీనివాస్ యాదవ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, క్రిష్ణామోహన్, శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ మోర్చా మండల శాఖ అద్యక్షుడు అశోక్, నాయకులు రవి, మాణిక్యం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు పంపిణీ

జెండాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి ఆగస్టు13,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలమర్చుకోవాలని మహానీయుల అడుగు జాడల్లో నడవాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచించారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్‌లో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ జెండాలను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...75వ.స్వతంత్ర్య వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎపిడిఓ రాఘవులు,ఎంఆర్ఓ కృష్ణయ్య,జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబుర్ రహేమాన్,పార్టీ మండల అధ్యక్షుడు శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నర్సింహ,మాజీ అధ్యక్షుడు దశరథ్ నాయక్,ఆయా గ్రామ సర్పంచులు,ఎఎంసి డైరెక్టర్లు,మండల ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

నాగారం 6వ వార్డులో ఫ్రీడమ్ 2కె రన్

నాగారం ఆగస్టు13,ప్రభాతవార్త : స్వతంత్ర్య భారత వజ్రోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ.వార్డు కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రీడమ్ 2కె రన్ నిర్వహించారు.శనివారం నాగారం సెరినిటి విద్యార్థులతో కలిసి శిల్పా నగర్ పార్క్‌లో స్థానిక కౌన్సిలర్ జెండా ఊపి ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఫ్రీడమ్ 2కె రన్ ర్యాలీ శిల్పి నగర్ పార్కు నుండి వార్డులోని పలు కాలనీలలో తిరుగుతూ భారత్ మాతాకి జై,వందేమాతరం నినాదాలతో సెరినిటి పాఠశాల మైదానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి,కౌకుంట్ల శ్రీకాంత్ రెడ్డి,బిల్ కలెక్టర్ సబిత, బంగారు లక్ష్మణ్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో బిఎస్పీ బైక్ ర్యాలీ

మొయినాబాద్ ఆగస్టు 13, ప్రభాతవార్త : మొయినాబాద్ మండల కేంద్రంలో శనివారం బిఎస్పి మండల కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో 75 స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా జాతీయ జెండాలతో పెద్ద ఎత్తున యువకులు ర్యాలి నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యతిథిలుగా బిఎస్పి సినియర్ నాయకులు విజేయ్‌ార్యా క్షత్రియ, చేవెళ్ల నియోజకవర్గం అద్యక్షులు రాజమహేంద్రవర్మ, ఇన్‌చార్జ్ అబ్రహంలింకన్ విజేయ్‌ార్యా హాజరై క్షత్రియ జెండా ఆవిష్కరించి ర్యాలిని ప్రారంభించారు, మొయినాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కనకమామిడి, వెంకటాపూర్, శ్రీరామ్‌నగర్, సురంగల్, మూర్తూజ్‌గూడ నుండి మండల కేంద్రంలోని అమ్జాపూర్ చౌరస్తాలో ముగించారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ రాయ్, కాంతరాజ్, కర్రోళ్ల శ్రీనివాస్, బి.వినోద్ కుమార్, మాల అనీల్, ఎర్రోళ్ల రాజు, కర్రోళ్ల శ్రీనివాస్, మాల సుదాకర్, భ్రెండ్ల సన్ని, పెద్దమంగళారం అరుణ్, మహేందర్, కర్రోళ్ల ప్రదీప్, దర్గ ప్రసాద్, నర్సింహ, నాలటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

అవయవ దానంపై ప్రజలకు అవగాహన

నాగారం ఆగస్టు13,ప్రభాతవార్త : ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని,లక్టికాపూల్‌లోని గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్,ప్రజలు అవయవ దాతలుగా మారాలని చేసిన విజ్ఞప్తిపై సామూహిక డ్రైవ్‌ను ప్రారంభించింది.మా లివర్ ట్రాన్స్‌ప్లాంట్ టీమ్‌తో సహా కన్సల్టెంట్స్,ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ల బృందంతో, హాస్పిటల్ సిబ్బంది,డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ బృందంతో లక్టికాపూ ల్ స్టేషన్ నుండి అసెంబ్లీ స్టేషన్ వరకు 2కిలోమీటర్ల నిర్వహిం చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వాకథాన్‌లో పాల్గొని అవయవ దానం కోసం సైన్ అప్ చేయడానికి మరియు ఎవరైనా జీవితంలో రెండవ అవకాశం కల్పించడానికి అన్ని వయ సుల వారికి గరిష్ట అవగాహన కల్పించడానికి వాకథాన్ నిర్వ హించామని దేశంలో ఎండ్-స్టేజ్ కిడ్నీ వ్యాధి ప్రాబల్యం దాదాపు 15 నుండి 17శాతం ఉందని కిడ్నీ అవసరం ఉన్న 30మందిలో 1మందికి మాత్రమే ఒకరికి అందుతుందని కావున ప్రతి ఒక్కరూ అవయవ దాతగా ముందుకు రావాలని చెప్పడమే మా లక్ష్యమన్నారు.

హర్ ఘర్ తిరంగా... జెండా ఎగరంగా

- కుటుబ సభ్యులతో కలిసి జెండా ఎగురవేసిన శ్రీవర్ధన్‌రెడ్డి

జెండాకు వందనం చేస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి, తదితరులు

షాద్‌నగర్, ఆగస్టు 13, (ప్రభాతవార్త) : దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఆర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం తన స్వగృహం పైన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ దేశానికి స్వాతంత్ర్యం అమరులైన ఎంతో మంది వీరులను గుర్తు చేసుకుంటూ వారందరికి నివాలులు అర్పించి ఈ దశ పురోగతిలో నేటి యువత పునరంకితం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎన్నో కుల మతాలు ఉన్నప్పటికి భిన్నత్వంలో ఏకత్వంగా దేశ సమగ్రత్తకు పాటుపడాలని ఆయన కోరారు. దేశ ఐక్యతను చాటి చెప్పడానికి ప్రతి ఒక్కరు తమ ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీవర్ధన్‌రెడ్డి కుటుంబంతో పాటు బీజేపీ పట్టణ అధ్యక్షుడు మఠం ఋషికేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీ రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు వేదిక కానున్న రాష్ట్రం

మహేశ్వరం, ఆగస్టు 13, ప్రభాతవార్త :

టెక్నాలజీ రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు తెలంగాణ రాష్ట్రం వేదిక కానుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, వాణిజ్య శాఖల కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. శనివరాం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని హర్డ్‌వేర్ పార్కులో 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మివి కంపెనీ ఉత్పత్తి చేసిన బ్రాండ్‌లను మివి కో-పౌండర్ అండ్ సీఎంవో దేవభక్తతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మివీ బ్రాండ్ వస్తువులు మొబైల్‌కు సంబంధించిన అడియో బ్రాండ్ ఇప్పుడు నూతనంగా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం మంచి పరిణామమన్నారు. అత్యాధునికంగా సాంకేతిక పరిజ్ఞానంతో మివీ కంపెనీ మంచి ఉత్పత్తులను ఉత్పత్తి చేసి తెలంగాణకు మంచి గుర్తింపు తీసుకురావడం మన తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకువస్తుందన్నారు. ఈకంపెనీలో మివి రెండు నూతన ఇయర్ బడ్స్ వేరియంట్ల డ్యుయో పాడ్స్ ఏ 550, డ

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి
-డిసిపి జగదీశ్వర్‌రెడ్డి

ఫ్రీడమ్ ర్యాలీ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న జగదీశ్వర్ రెడ్డి

శంషాబాద్ ఆగస్టు13,ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి దేశ చరిత్రను దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుల గాథలను తెలుసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని శంషాబాద్ జోన్ డిసిపి ఆర్ జగదీశ్వర్ రెడ్డి సూచించారు.ఎసిపి భాస్కర్ గౌడ్ ,శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్ ,శంషాబాద్ ఆర్‌జిఐఎ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ర్యాలీని డిసిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రతి విద్యార్థికి భారత దేశ గత చరిత్రపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అనేక మంది త్యాగదనుల ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం లభించిందని వారి త్యాగాల కారణంగానే నేడు స్వేచ్ఛ వాయువు పీల్చగలుగుతున్నామని అన్నారు.గతంలో దేశ ప్రజలు అనుభవించిన కష్టనష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామ్య దేశాన్ని పటిష్టం చేయడానికి అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్‌లోని వివిధ కాలేజీలకు చెందిన విద్యార్థులు,అధ్యాపకులు ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికి జెండాల పంపిణీ

చౌడాపూర్ ఆగస్టు13,ప్రభాతవార్త : స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహించారు.మండల పరిధిలోని చౌడాపూర్, మందిపాల్, కొత్తపల్లి,మరికల్,లింగంపల్లి,వివిధ గ్రామాలలో ర్యాలీ నిర్వహిస్తూ హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా జెండాల పంపిణీ చేశారు.చౌడాపూర్‌లో జడ్పిటిసి రాందాస్,సర్పంచ్ రంగారెడ్డి,మందిపాల్ గ్రామంలో సర్పంచ్ ప్రమీల చంద్రశేఖర్,యువ నాయకుడు రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శులు రాజిరెడ్డి,మహేశ్వర్ రెడ్డి,గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,పంచాయతీ సిబ్బంది,ఐకెపి సిబ్బంది, ఆశావర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి రాఖీలు కట్టిన మహిళలు

అంబేద్కర్ విగ్రహంకు రాఖీ కడుతున్న మహిళలు

బొంరాస్‌పేట్,ఆగస్టు13 ప్రభాతవార్త ః దళిత శక్తి ప్రోగ్రాం(డిఎస్‌పి)నాయకులు విశారధన్ మహరాజ్ పిలుపు మేరకు బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారంలో గ్రామంలో మండల కన్వీనర్ నిఖిల్ మహరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మహిళలు రాఖీలుకట్టి పండుగ చేసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశంలో మహిళలకు విద్య,ఉద్యోగ, రాజకీయ,ఆస్తి,వివాహ,ఓటు హక్కులను పురుషులతో సమానంగా అన్ని హక్కులను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అందుకుకారణం అంబేద్కర్ అని అన్నారు.రాఖీ కట్టకపోయినా మహిళలకు అన్నగా మహిళలకు అన్ని హక్కులు కల్పించారనిఅన్నారు.కార్యక్రమంలో మహరాణి,గీత, శ్రీహరి,రేణుక,సాంతమ్మ,గంగమ్మ,మైసమ్మ,సాయిలు,హన్మంతు, అంజిలప్ప,నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీ ఏర్పాటు

మాట్లాడుతున్న ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి బాల్‌రెడ్డి

తాండూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త : హిందూ ఉత్సవ కేంద్ర సమితి తాండూరు నూతన కార్య నిర్వాహణ కమిటీని నేడు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల బాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హిందూ ఉత్సవ కేంద్ర సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం 11గంటలకు తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో ఉత్సవ సమితి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి మాజీ గౌరవ అధ్యక్షులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, సమితి కార్యవర్గ సభ్యులు, హిందూ బంధువులు సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు మున్సిపల్ కౌన్సిలర్ రాము, బోయ రాజు, బంటు మల్లప్ప, అంతారం కిరణ్, బాతుల నాగు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామకమిటీ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

బొంరాస్‌పేట్,ఆగస్టు13ప్రభాతవార్త ః ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ టీఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు మాసని వెంకటయ్య మాతృమూర్తి మల్కమ్మ సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొని నివాళ్ళులర్పించారు.వెంకటయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, కట్టెల రాములు,సర్పంచ్ వెంకట్‌రెడ్డి,శ్రీనివాస్,మాజీ ఎంపిపి గోపినాయక్,ఎంపిటీసిలు తిరుపతయ్య, వెంకటయ్య, గ్రామకమిటీ మాజీ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, కిష్టయ్య, అంజిలయ్య,వెంకటయ్య,కృష్ణయ్య,కెసిఆర్,పాల్గొన్నారు.

సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం.

సిఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం : ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఈనెల 16న వికారాబాద్‌లో జరుగనున్న సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 16న ప్రారంభించనున్న కలెక్టర్ కార్యాలయ సమూదాయాన్ని, బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేస్తామని తెలిపారు. జిల్లా నుండి సుమారు లక్ష మంది వరకు జనసమీకరణ చేసి బహిరంగ సభకు తరలిస్తామని అన్నారు. బహిరంగ సభకు ఉద్యమ కారులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వచ్చే ఎన్నికల్లో తాండూరు ఎమ్మెల్యే టికెట్ నాకే వస్తుందని మరో సారీ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్‌ల మార్పు వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, తాండూరులో మాత్రమే లేదని, రాష్ట్రంలో 12 నుండి 20 మున్సిపాల్టీలలో చైర్మన్ మార్పు ఉందని, ఈ విషయాన్ని పెద్ద భూతద్దంలో పెట్టి చూడవద్దని తెలిపారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ.

సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజీముద్దీన్,సర్పంచులు ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్, రాజవర్ధన్‌రెడ్డి,అంజనేయులు,పూడూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్, నర్సింహ్మారెడ్డి, రాకంచెర్ల తిరుమల నాధస్వామి దేవస్థానం చైర్మన్ జాజుల నర్సింహ్మ,పూడూరు ఉప సర్పంచ్ టి రాజేందర్,మండల టిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి,లక్కం సత్యనారాయణ, హరీశ్వర్‌రెడ్డి, దయానంద్‌గౌడ్, వినోద్‌గౌడ్, జాహెద్,ఇబ్రాహీం,వినయ్‌రెడ్డి,ధను, విఠలయ్య,రయీస్‌ఖాన్ పలువురు గ్రామాల పంచాయతీ తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండల టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

సిఎం సభకు ప్రజలు భారీసంఖ్యలో హాజరయ్యేలా చూడాలి : ఎంఎల్యే మహేష్‌రెడ్డి

పూడూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు పూడూరు మండలం నుండి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మండల టీఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి సీఎం సభకు వచ్చే వాహనాలను మన్నెగూడ వద్ద నిలుపాలని,అక్కడి నుండి భారీ ర్యాలీగా అందరు కలిసి వెళ్లాలని వివరించారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని,గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టని పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,మండల టీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు సి మహిపాల్‌రెడ్డి,జడ్పీటీసీ మేఘమాలగుప్తా,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,మండల రైతు

వైభవంగా రాఘవేంధ్ర స్వామి ఆరాధనోత్సవాలు
-భక్తుల కోలాహలం మధ్య సాగిన స్వామి వారి రథోత్సవం

కొడంగల్,అగష్టు 13ప్రభాతవార్త

కొడంగల్ ప్రాంత వాసుల ఇలవేల్పు దైవంగా కొనసాగుతుభక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న రాఘవే ంధ్ర స్వామి ారాధనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 12 నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష అలంకరణలతో సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం,అష్టోత్తర పారాయణం,తులసి అర్చన,మహ మంగళహరతి తదితర పూజలను ఆలయ అర్చకులు అక్కి శ్రీనివాసామూర్తి,జయతీర్దాచారిలు నిర్వహించారు.ఆరాధనోత్సవాల్లో భాగంగా ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆరాధనోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా పేరొందిన స్వామివారి రథోత్సవ కార్యక్రమం శనివారం భక్తుల కొలహలం మధ్య స్వామివారి కీర్తనలతో పూరవీధుల గుండా వైభవంగా కొనసాగింది.ఈ

రాఘవేంధ్ర స్వామి రథోత్సవం ఊరేగింపు

సందర్భంగా పట్టణ ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.అంతకుముందు ఆలయంలో హరికథా కాలక్షేపంతో పాటు రాఘవేంధ్ర స్వామి కీర్తనలు ఆలపించారు.అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అక్కి శ్రీనివాసామూర్తి మాట్లాడుతు పట్టణంలోని బ్రహ్మణ్‌వాడీలో వెలసిన రాఘవేంధ్ర స్వామి ఆరాధనోత్సవాలు గత కొన్ని సంవత్సరాలుగా భక్తుల కొలహలం మద్య వైభవంగా కొనసాగుతున్నాయని,అందులో భాగంగా ఈ సారి కూడ ఉత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాఘవేంధ్ర స్వామి భజక మండలి సభ్యులు అశోక్‌కుమార్ కల ర్ణి,మురహరి వశిష్ట,వెంకట్,లక్ష్మినారాయణ జ్యోషి, కిట్టుస్వామి, శీలాదేవి,శైలజ,దత్తురెడ్డి,జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే...రాజమార్గం : న్యాయమూర్తి భాస్కర్

కొడంగల్,అగష్టు 13ప్రభాతవార్త

రాజీ మార్గమే..రాజ మార్గంగా ఎంచుకొని మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని కొడంగల్ మున్సీఫ్ కోర్టు ప్రధమశ్రేణీ న్యాయమూర్తి ఎం.భాస్కర్ అన్నారు. శనివరం స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఇరువర్గాల రాజీ మేరకు పరిష్కారానికి ఆమోదయోగ్యమైన కేసులను న్యాయమూర్తి పరిష్కరించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... కోర్టుల్లో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం దిశగా మెగా లోక్ అదాలత్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత కారణంగా చట్టాలపై అవగాహన లేక పోవడంతో చిన్ని చిన్న మనస్పర్ధలతో పోలీస్‌స్టేషన్‌లు,కోర్టుల చుట్టూ తిరుగుతు విలువైన సమయాన్ని వృధా చేసుకోరాదన్నారు.చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నా రు. అలాగే మెగాలోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులపై పైకోర్టుల్లో అప్పీలుకు వెళ్ళే అవకాశం ఉండదన్నారు.కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్య లు,బార్ అసోసియోషన్ అద్యక్ష, కార్య దర్శులు సుధాకర్‌రెడ్డి,న్యాయవాదులు టీ.రా ములు, బస్వరాజ్, వీఎన్‌గౌడ్, మురళీ నామోజీ,కరుణాకర్‌రెడ్డి,వివిధ పోలీస్‌స్టేషన్‌ల ఎస్సైలు,కోర్టు సిబ్బంది తదితరులున్నారు.

మెగా లోక్‌అదాలత్‌లో 31 కేసుల పరిష్కారంః

కొడంగల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో 31 కేసులు పరిష్కారమైయ్యాయి.ఇరువర్గాల రాజీమేరకు పరిష్కారానికి ఆమోదయోగ్యమైన కేసులను న్యాయమూర్తి ఎం.భాస్కర్ పరిష్కరించారు.అందులో పోలీస్ కేసులు 10కాగా అబ్కారీ శాఖకు సంభందించిన 21 కేసులను న్యాయమూర్తి పరిష్కరించారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి...సర్పంచ్ ఆర్థిక సహాయం

బషీరాబాద్,ఆగష్టు 13,ప్రభాతవార్త: విద్యుత్ షాక్ తగిలి రైతు మృతిచెందిన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన కుర్వ శామప్ప శుక్రవారం రాత్రి తన పంట పొలానికి కాపలా వెళ్ళాడు.ఉదయం ఇంటికి రాకపోయేసరికి భార్య,పిల్లలు ఫోన్ చేసిన స్పందించకపోవటంతో కుటుంబీకులు పొలం దగ్గరకు వెళ్ళి చూడగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు గర్తించారు.పత్తి పంట రక్షణకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల కంచెకు తగిలి మృతిచెంది ఉంటాడని కుటుంబీకులు, గ్రామస్థులు తెలిపారు.మృతుడికి భార్య పద్మమ్మ,ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సీమ సుల్తానా.మృతుడి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలను కుటుంబీకులకు అందించాగా,తాండూర్ బివిజి షాండేషన్ వారు మృతుడి అంత్యక్రియలకు మూడువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే

కొండాయపల్లిలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి.

దోమ.ఆగష్టు 13 ప్రభాతవార్త : మండల పరిదిలోని కొండాయపల్లి, గంజిపల్లి గ్రామములో శనివారంనాడు పర్గిఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆంజనేయస్వామి దేవాలయములను సందర్శించి పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలను సందర్శిస్తే మానసిక ప్రశాంత వస్తుందని అన్నారు.గంజిపల్లి గ్రామములోదేవాయలములో నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమము జరుపగ ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో దోమ జడ్‌పిటిసి నాగిరెడ్డి,వైస్‌యంపిపి మల్లేశం,కొండాయపల్లి గ్రామకమిటి అద్యక్షులు బాలకృష్ణ ,పిరంగి, బానుప్రసాద్, నందిసేటమల్లేశం,చింతల ఆనంద్,గంజిపల్లిలో నవగ్రహప్రతిష్టాపన నిర్వహికులు తుల్జరాం భగవత్‌సింగ్,ప్రతాప్‌సింగ్,రాంసింగ్,వెంకటయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

కొడంగల్,అగష్టు 13ప్రభాతవార్త

వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మే కొనసాగిస్తామని వీఆర్ఏల సంఘం జిల్లా కన్వీనర్ తలారీ గోపాల్ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మేలో భాగంగా శనివారం కొడంగల్‌లో వీఆర్ఏలు జాతీయ జెండాలను చేతపట్టి స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హమీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా సీఎం అసెంబ్లీలో ప్రకటించిన పేస్కేల్ జీఓను వెంటనే విడుదల చేయాలన్నారు.అలాగే అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్‌లు కల్పిస్తు 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే తమ న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్.

తాండూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త : 75ఏళ్ల స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా శనివారం తాండూరు తిరంగా అభియాన్ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని ఇందిరాచౌక్‌లో ఐదు ప్రధాన రహాదారుల గుండా 75 మీటర్ల జాతీయ పతాకాన్ని విద్యార్థుల చేత ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, తిరంగా కమిటీ ప్రతినిధులు యు.రమేష్‌కుమార్, బిజెపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంతారం లలిత, కౌన్సిలర్లు నీరజ, శోభారాణి, సాహు శ్రీలత, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన దేశ ఔనత్యాన్ని చాటేందకు స్వతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోతసవ కార్యక్రమాన్ని పార్టీలకు, కులమతాలకు అతీతంగా నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఇదే సమైక్యత స్ఫూర్తిని భావితరాలకు అందించే విధంగా విద్యార్థిని, విద్యార్థులు దేశ నిర్మాణంలో పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నేతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయ వైఎస్ షర్మిలమ్మ
- వైఎస్ఆర్టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి ఇబ్రహీం

షాద్‌నగర్, ఆగస్టు 13, (ప్రభాతవార్త) : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయ, వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని, వందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారని, పాదయాత్రలో తండ్రికి తగ్గ తనయగా ముందుకు సాగుతున్నారని షాద్‌నగర్ వైఎస్సార్‌టీపీ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం కొనియాడారు. శనివారం కొండగల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న వైఎస్ షర్మిలమ్మ పాదయాత్ర 121వ రోజుకు చేరుకోవడంతో షాద్‌నగర్ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం ఆధ్వర్యంలో షాద్‌నగర్ నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్‌టీపీ నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎం.డి. ఇబ్రహీం మాట్లాడుతూ... వైఎస్ షర్మిలమ్మ పాదయాత్ర చేస్తూ గ్రామ గ్రామాన ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వైఎస్ షర్మిలమ్మ చేపట్టిన పాదయాత్రకు తరలివెళ్లిన వారిలో వైఎస్సార్‌టీపీ నాయకులు అబ్దుల్ ఇసాక్, ఎం.మహేందర్, ఫరూఖ్‌నగర్ నర్సింలు, అబ్దుల్లా , గోపి, ఈదులపల్లి నరసింహులు, జి.లిట్టు, చిట్యాల యాదయ్య, శర్వా, పెంటయ్య, బాలయ్య, కొత్త రాజజు, యాదయ్య, టి.యాదయ్య, శ్రీను తదితర కార్యకర్తలు ఉన్నారు.

ఫ్రీడమ్ రైడ్ బ్యాక్ ర్యాలీని ప్రారంభించిన సిపి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త : 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని పురస్కరించుకుని స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం 6వ రోజులో భాగంగా శనివారం ఫ్రీడమ్ రైడ్ బైక్ ర్యాలీని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఫ్రీడమ్ రైడ్ బైక్ ర్యాలీని సుమారు 400మంది రైడర్లతో ఐటీసీ కోహినూర్ దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జ్ వద్ద ప్రారంభమై ఐటీ కారిడార్ మీదుగా గచ్చిబౌలి స్టేడియం వరకు సుమారు 25కిలో మీటర్లు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే నన్నారు. స్వతంత్ర్య పోరాట యోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ప్రగతి సాధించాలన్నారు. ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేసి భారత కీర్తిని దశదిశలా చాటాలన్నారు. దేశం కోసం తమ సర్వస్వాన్ని దారవోసి మరణానికి వెనకాడకుండా మడమతిప్పని పోరాటాలు చేసిన సమరయోధుల స్ఫూర్తి త్యాగనిరతితో మనం ఈ యొక్క స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమాలను సైబరాబాద్ పరిధిలో జరుపుకోవడం స్వాతంత్ర పోరాటం యొ క్క ప్రాముఖ్యత అన్నారు. ఈకార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ అవినాష్ మహంతి, డీసీపీ ట్రాఫిక్ టి.శ్రీనివాస్‌రావు,మాదాపూర్ డీసీపీ శిల్పావల్లి, ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఏసీపీలు, ఎస్సీఎస్సీ జనరల్ సెక్రటరీ కృష్ణ, ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

వజ్రోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులు

మాట్లాడుతున్న ఎంపిపి బాలేశ్వర్ గుప్తా

మహర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.

పూడూరు మండల మేడికొండ గ్రామంలో నిర్వహించిన జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ అనంతరెడ్డి తదితరులు

స్వాతంత్ర్య సాధనలో అమరులైన వీరులను స్మరించుకోవాలి

పరిగి మండలంలో

పరిగి ఆగస్టు13,ప్రభాతవార్త : భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం పరిగిలో భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపిపి కరుణం అరవింద్ రావులు ముఖ్యఅతిథులుగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ ఆ మహానియుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ ర్యాలీలో నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి.పార్టీల అతీతంగా వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులతో కలిసి పరిగిలోని పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.భారీ త్రివర్ణ పతకాంతో కొడంగల్‌లోని చౌరస్తా నుంచి మానవహారంలా అలంకరించారు.

యాలాల మండలంలో

యాలాల ఆగష్టు 13,ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన అమర వీరులను స్మరించుకోవాలని యాలాల ఎంపిపి టి.బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు.75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఎంపిపి బాలేశ్వర్ గుప్తా,స్థానిక సర్పంచు సిద్రాల సులోచన, తాండూరు గ్రామీణ సిఐ.రాంబాబు.జడ్పీటిసి సభ్యురాలు సిద్రాల సంధ్యారాణి,ఎస్ఐ అరవిం